తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 24 మార్చి 2025 | పేజీలు-23

## మీడియా పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్



# వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు




- దామర పైప్ లైన్ కు 20 లక్షలు మంజూరు
- పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక
- రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి
- రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల వృత్తులు
- ఉపాధి కల్పనపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి
- మండల, జిల్లా అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి
- హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీ లతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని - మిగతా2లో

# నాగర్ కర్నూలు జిల్లాలో పెరుగుతున్న గరిష్ట ఉష్ణోగ్ర

- -కొల్లాపూర్ లో అధికంగా 38 డిగ్రీలు
- -తాడూరులో స్వల్పంగా 31 డిగ్రీలు
- -మధ్యాహ్నం వేల బయటికి వెళ్లొద్దు
- -వడదెబ్బ కేసులకు ప్రత్యేక ఏర్పాట్లు
- -జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

2



డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి

# వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు, బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. ఆర్ డబ్ల్యుఎస్ సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేటలో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు, జిల్లా అధికారులు, ఏఈ, డిఈ, ఈఈ, ఎస్ సి లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు. ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని, దొడ్డ బియ్యం కలపడం, ఇప్పటికే ఉన్న దొడ్డ బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ, ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలన్నారు. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్, లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయన్నారు. దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలని సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజీఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గం లోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, తాసిల్దార్ రవిందర్ రెడ్డి , సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేదం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధికారులు, హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ మ్యాచ్.. బ్లాక్ టికెట్ల దందా..

## రంగంలోకి పోలీసులు

**హైదరాబాద్, మార్చి 23 :** ఐపీఎల్ మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్స్ దందాపై రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అయినా ఉప్పల్‌లో భారీగా బ్లాక్ టికెట్స్ దందా నడుస్తోంది. శని, ఆదివారాల్లో 19 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 45 బ్లాక్ టికెట్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ముగ్గురిని, ఆదివారం 16 మందిని అరెస్ట్ చేసినట్లు రాచకొండ పోలీసులు వెల్లడించారు. వారిలో నలుగురి నుంచి 15 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మహేశ్వరం ఎస్‌వోటీ పోలీసులు తెలిపారు. అలాగే దేవేందర్ అగర్వాల్ నుంచి 2, గుగులోతు రాకేష్ నుంచి 4, భానోత్ యాకుబ్ నాయక్ నుంచి 2 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎల్బీనగర్ పోలీసులు చెప్పారు. ఇక కార్తీక అనే వ్యక్తి నుంచి 3, అప్పల సురేష్ దాస్ నుంచి 2 టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజిగిరి పోలీసులు పేర్కొన్నారు. మ్యాచ్ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల విక్రయం జరగకుండా రాచకొండ పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. మరోవైపు కాసేపట్లో హైదరాబాద్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్ సన్ రైజర్స్ ఢీ కొట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద అభిమానుల కోలాహలం ప్రారంభమైంది. ఉప్పల్ స్టేడియం పరిసరాలు ఆరెంజ్ రంగు సంతరించుకొంది. ఇక ఐపీఎల్ 18వ సీజన్‌లో ఉప్పల్ స్టేడియంలో మెదట మ్యాచ్ ప్రారంభంకానుంది. సొంత గడ్డపై ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌ను హైదరాబాద్ సన్ రైజర్స్ ఆడుతోన్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్‌కు మంచి రికార్డ్ ఉందన్న సంగతి అందరికి తెలిసిందే.

## ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు దుర్మరణం

సూర్యాపేట జిల్లా: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. చివ్వెంల మండలం బీబీ గూడెం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రోడ్డు ప్రమాదంలో మరణించి వారిలో ముగ్గురిని గడ్డం రవి, గడ్డం రేణుకు, గడ్డం రీతులుగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. కారు నుజ్జు నుజ్జు కావడంతో వీరు స్పాట్ లో మరణించారు. గడ్డం రవి, ఇతర బంధువులు కలిసి మోతె మండలం కోటపహాడ్ లో శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది.

# నాగర్ కర్నూలు జిల్లాలో పెరుగుతున్న గరిష్ట ఉష్ణోగ్ర

**నాగర్ కర్నూల్, మారుతి 24 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి ఆదివారం మధ్యాహ్నం అత్య ధికంగా కొల్లాపూర్ పట్టణం లో 38 డిగ్రీలు, బొందలపల్లిలో 35 డిగ్రీలు,తోటపల్లి,వెల్దండ 34 డిగ్రీలు,అమ్రాబాద్ 32 డిగ్రీలు నమోదు కాగా అత్యల్పంగా తాడూరు మండల కేంద్రంలో 31 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది.

-మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లొద్దు:

-జిల్లా వైద్యాధికారి డాక్టర్.స్వరాజ్యలక్ష్మి

వేసవికాలం ప్రారంభమై రోజురోజుకు ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్.స్వరాజ్యలక్ష్మి అన్నారు.

ముఖ్యంగా చిన్నారులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వీలైనంతవరకు మధ్యాహ్నం వేళల్లో ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తూ,పెరిగిన ఎండల తీవ్రత నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వెంటనే ఆలస్యం చేయకుండా జిల్లా ఆసుపత్రిలో,

పి హెచ్ సి కేంద్రాలలో చేర్పించాలన్నారు.జిల్లాలో ప్రజలు వడదెబ్బ పాడిన పడకుండా ఉండేందుకు వైద్యశాఖ ముందస్తు ఏర్పాట్లు చేసిందని,ఇప్పటికే ఆశ,ఏఎన్ఎం,మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించడం జరిగిందన్నారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు అవసరమైన ఓ.ఆర్.ఎస్ పాకెట్లను అందుబాటు లో ఉంచి ఏఎన్ఎం,ఆశాల ద్వారా క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్నామని అన్నారు.

భవన నిర్మాణ కార్మికులు,ఇటుక బట్టీల్లో పనిచేసే కూలీలు,ఎండలో ఎక్కువ సమయం పనిచేసే కూలీలు మధ్యాహ్నం వేళల్లో పనిచేయకుండా ఉండాలని,ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు.వడ దెబ్బ బాధితుల కోసం జనరల్ ఆస్పత్రిలో పది పడకలు,జిల్లాలోని పి.హెచ్.సి కేంద్రాల్లో మూడు పడకల చొప్పున ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన మందులు,కూలింగ్ ప్యాడ్స్,బాడీ స్పాంజ్,ఫీవర్ కంట్రోల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని,తీవ్రమైన ఎండలు,వేడిమి కారణంగా శరీరం డిహైడ్రేషన్ వల్ల వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందని,దీనిపై అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకొంటు

ఎప్పటికప్పుడు నీటిని ఎక్కువగా ఎక్కువగా తాగాలన్నారు.ముఖ్యం గా వృద్ధులు,చిన్నారులు, గర్భిణులు,బాలింతలు దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.జిల్లాలో వేసవికాలంలో వడదెబ్బ నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని,ఎక్కడైన వడ దెబ్బ కేసులు గుర్తిస్తే వెంటనే రిపోర్టు చేయడం జరుగుతుందని వడదెబ్బసోకిన వ్యక్తికి కేవలం గంటలోపు గోల్డెన్ హవర్ లో ఆసుపత్రికి చేర్పిస్తే వెంటనే రికవరీ చేసేందుకు అవకాశం ఉంటుందని నిర్లక్ష్యం వహించి ఆలస్యం చేస్తే పరిస్థితి ప్రమాద కరంగా మారుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వడదెబ్బ బాధితుల అత్యవసర సంప్రదింపులకు

హెల్ప్ లైన్ నెం. 9866756825 సంప్రదించాలని ఆమె కోరారు.

# కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించండి

**సి.డి.ఎం.ఏ కమిషనర్ శ్రీదేవి (ఐ.ఎ.ఎస్) గారికి సూచించిన ఈటల రాజేందర్**

**సతీష్ సాగర్ ఆధ్వర్యంలో ఎం.పి గారికి కాలనీల సమస్యలను తెలిపిన అసోసియేషన్ సభ్యులు**

**కొంపల్లి :** కొంపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జయభేరి, శ్రీనివాస, బ్యాంక్, ఎన్.సి.ఎల్ నార్త్, సిరి సంపద మరియు కాటమరెడ్డి కాలనీల అసోసియేషన్ సభ్యులు కొంపల్లి పట్టణ అధ్యక్షులు సతీష్ సాగర్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి గార్ల ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారికి తమ కాలనీలోని పలు సమస్యలను తెలిపారు. ఈ విషయంపై ఎం.పి గారు వెంటనే స్పందించి సి.డి.యం.ఎ కమిషనర్ శ్రీదేవి గారితో మాట్లాడి సదరు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు స్థానికంగా ఉన్న ముఖ్య సమస్యలను మరియు మౌలిక అవసరాలను తెలియచేయాలని కాలని వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చ నాయకురాలు సరిత రావు, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు గారు, వివిధ కాలనీ మరియు అపార్ట్మెంట్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అలరించిన శ్రీ చైతన్య జోనల్ స్పోర్ట్స్ మీట్

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజా జ్యోతి)

భారతదేశానికి ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత అవసరం ఎంతైనా ఉన్నదని కలలుగన్న స్వామి వివేకానందను స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులను దృఢమైన దేహదారుఢ్యం గల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం కృషి చేయడం హర్షణీయమని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యుఎస్ఏ అథ్లెటిక్ కోచ్ డాక్టర్ జి.వెంకట సుబ్బారావు అన్నారు. ఆదివారము రోజు హయత్ నగర్ లోని ఖల్సా బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో నంది, డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలల దిల్ సుఖ్ నగర్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.చదువులో విపరీతమైన పోటీ ఉన్న నేటి రోజుల్లో విద్యార్థులను చదువులో నిష్ణాతులుగా తీర్చిదిద్దడమే కాకుండా చదువుతోపాటుగా ఆటలకు కూడా సమప్రాధాన్యం ఇస్తూ ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు.మానసికంగా ఎంత ఉత్సాహం ఉన్నప్పటికీ ఉన్నప్పటికీ అందుకు శరీరం సహకరించకపోతే ఉత్తమ ఫలితాలు సాధించలేమన్నారు. దేహ దారుఢ్యం మానసిక దారుఢ్యానికి ప్రేరణగా నిలుస్తుందని,పాఠశాల స్థాయిలో శిక్షణ పొందిన విద్యార్థులు,జోనల్ స్థాయిలో పోటీ పడడం వలన విద్యార్థులు తమను తాము రుజువు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు.మన తోటి విద్యార్థులతోనే కాకుండా ఇతర ప్రాంత విద్యార్థులతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయని. గెలుపోటముల సంగతి ఒక్క నిమిషం పక్కన పెడితే ఒకరి నుంచి మరొకరు ప్రేరణ పొందడానికి వీలుంటుంది అన్నారు.క్రీడలు విద్యార్థులలో చొరవను,సమయస్ఫూర్తిని, వేగంగా ఆలోచించటం, నిర్ణయాలు తీసుకోవడం,జట్టు మనస్తత్వాన్ని కలిగి



ఉండడం, ఐకమత్యం,స్నేహభావం, సూక్ష్మదృష్టి మొదలగు నైపుణ్యాలు అలవరుస్తాయన్నారు.డాక్టర్ సుబ్బారావు తో పాటు హాజరైన శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ రాజశేఖర్ ఆల్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించారు.దిల్సుక్ నగర్ జోనల్ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య పాఠశాలల నుండి వందలాది మంది విద్యార్థులు తాము శిక్షణ పొందిన త్రో బాల్,వాలీబాల్, బ్యాడ్మింటన్, 100 మీటర్స్ రన్నింగ్ లాంటి వివిధ విభాగాలలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించగా అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోనల్ వ్యాప్తంగా ఉన్న రీజినల్ ఇన్చార్జిలు,అకాడమిక్ కో - ఆర్డినేటర్లు,ప్రిన్సిపల్స్, ఏవో లు డీన్ లు,ఇన్చార్జులు, పి ఇ టీ మాస్టర్స్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మీడియా పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్





-టాస్ వేసి క్రికెట్ పోటీని ప్రారంభిస్తున్న బోర్డు సివిలియం నామినేటెట్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్

-క్రికెట్ పోటీని ప్రారంభిస్తున్న బోర్డు సివిలియం నామినేటెట్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .(ప్రజా జ్యోతి ).23

కంటోన్మెంట్ మీడియా బోయినపల్లి పోలీస్ క్రికెట్ జట్ల మధ్య15ఓవర్ల క్రికెట్ మ్యాచ్ బోయినపల్లి ఫైజాన్ హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం ఉదయం జరిగింది .ఈ మ్యాచ్ ముఖ్య అతిథిగా పాల్గున్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, కంటోన్మెంట్ స్పోర్ట్స్ కంటోంమ్మెట్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్ లు ప్రారంభించారు. ఈ మ్యాచ్ కి బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ లు క్రికెట్ కిట్లను అందించగా , మాజీ నామినేటెట్ సభ్యుడు రామకృష్ణ బ్యాట్ లనుఅందించి క్రీడా స్ఫూర్తి ని చాటుకున్నారు , ఈ సందర్భంగా బోర్డు నామినేటేడ్ సభ్యురాలు మాట్లాడుతు నిత్యం పనిఒత్తిడిలో ఉండే పోలీసులు,మీడియా సభ్యులు అందరు ఒకేచోట చేరి ఉల్లాసంగా ఆడడం సంతోషకరమని అన్నారు.పోలీస్ మీడియా జట్లు ఉల్లాసంగా గడపడానికి క్రీడాపోటీలు నిర్వహించేందుకు భవిష్యత్తులో తమవంతు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోయినపల్లి పోలీస్ జట్టు15ఓవర్లలో 96పరుగులు చేయగా,97పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన మీడియా జట్టు నిర్ణీత ఓవర్లలో 7వికెట్లకు 86పరుగులు చేసింది.పోలీసుల జట్టులో సిఐ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.మీడియా మ్యాచ్ ప్రారంభోత్సవ సందరభనగా బానుక నర్మద సైతం బ్యాటింగ్ చేసి అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమం లో కంటోంమ్మెట్ ప్రాంత ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , బోయినపల్లి పోలీసులు , వివిధ పార్టీల నాయకులూ తదితరులు పాల్గున్నారు

## శేరిలింగంపల్లి ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):



ప్రియమైన కామ్రేడ్స్. తేదీ 24 మార్చి సోమవారం ఉదయం 11.గంటలకు శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు. డబల్ బెడ్ రూములు ఇవ్వాలని. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాధర్నా ను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్య,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కామ్రేడ్ పానుగంటి పర్వతాలు హాజరవుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అప్లై చేసుకుని ఇల్లు రాని వాళ్ళు. ఇల్లు లేని వాళ్ళు, సిపిఐ పార్టీ కార్యకర్తలు. సానుభూతిపరులు. వివిధ ప్రజా సంఘాల నాయకులు. పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమితి విజ్ఞప్తి చేశారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుని సన్మానించిన కృష్ణ గౌడ్



చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ ను ఆదివారం బిజెపి సీనియర్ నాయకులు గొండ్ల కృష్ణ గౌడ్ చేవెళ్ల మండల బిజెపి నాయకులతో కలసి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రాష్ట్రంలో ఎన్నిక ఎప్పుడు జరిగిన బిజెపి పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని వారికి సూచించారు. అలాగే గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొబ్బిలి కుమార్ గౌడ్, పెద్దోళ్ల కృష్ణ, నాగరాజుగౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, రిషికేష్ గౌడ్, జస్వంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి





**– రైతు రుణమాఫీ రైతు భరోసా నిధులను విడుదల చేయాలి**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):**

మోడీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రంగారెడ్డి జిల్లా 4 వ మహాసభలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి జెండాను ఆవిష్కరించి మహా సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ అదనంగా 50 శాతం జోడించి మద్దతు ధరలను నిర్ణయించాలని రైతుల రుణమాఫీ చేయాలని రైతు వ్యతిరేక మూడు కేంద్ర వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని సుదీర్ఘంగా 16 నెలల పాటు నిరంతరంగా ఢిల్లీ సరిహద్దులను మూసివేసి రైతులు చేసిన పోరాటం వల్ల కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసింది. ఇది రైతుల ఘన విజయమని తెలిపారు. మోడీ ప్రభుత్వంలో రైతులపై కర్షకులపై కార్మికులపై దాడులు పెరిగాయని దోపిడీ కూడా పెరిగిందని మోడీ తెచ్చిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలను కొట్టి బడా బడా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ఇవ్వడం సరికాదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని 6 గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చ్ 25 26 27 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3 వ రాష్ట్ర మహాసభలను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

21 మందితో రంగారెడ్డి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ప్రకటించారు. మరోసారి గౌరవ అధ్యక్షులుగా రాంరెడ్డి, జిల్లా అధ్యక్షులుగా మాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభులింగం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రామకృష్ణ, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, చంద్రశేఖర్, శివుడు, ఒగ్గు సత్యనారాయణ, వెంకటయ్య, మోహన్ రెడ్డి, చంద్రకళ, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడు భగత్ సింగ్

**–జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమకుమార్**




**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**

23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడు భగత్ సింగ్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేశారని, హుస్సేన్ వాలా జైల్లో 23 ఏళ్లు గల భగత్ సింగ్ ని, సుఖదేవ్, రాజ్ గురువులను ఇదే రోజున రాత్రి 7:30 గంటలకు ఉరితీసారని, వారు భారతదేశం కోసం ప్రాణం త్యాగం చేసిన యువకులని అన్నారు. బ్రిటిష్ పాలకులు మనుషులను చంపగలిగారు కానీ వారి ఆదర్శాలు కాదని అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలు అలవాటు చేసుకోకుండా దేశభక్తితో ఉండాలని, భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శ దేశంగా ఉండాలంటే యువతే దేశానికి వెన్నుముకై నిలవాలని మన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు వేముల మహేష్, కొల్లా శంకర్, కలిగినీడీ ప్రసాద్, కొల్లా హనుమంతరావు, విశ్వేశ్వరరావు, సూర్య, క్రాంతి శేఖర్, నాగేశ్వరరావు, చిన్నం దేవ సహాయం, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ అద్దంకి దయార్ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్ టియుసీ నేత కర్కనాగరాజు



**బాలానగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ ను ఆయన స్వగృహంలో కలిసి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఐఎన్ టియుసి అధ్యక్షులు కర్కనాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఉద్యమకారుడు,ప్రముఖ అంబేద్కర్ వాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అద్దంకి దయాకర్ ను ఆదివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎన్ టియుసి కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు, మరియు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్కనాగరాజు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ ఉపాధ్యక్షులు కూతడి కృష్ణ, జై భీమ్ మాల బహుజన సంఘం ప్రధానకార్యదర్శి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధర దుకాణల్లో ఉగాది పండగ నుండి సన్న బియ్యం పంపిణి

**– సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు**

**–నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**కల్హే ర్. 23. మార్చి. ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఉగాది పండుగ నుండి ఆహార భద్రత పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణి చేయనున్నట్లు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు గా పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించింది అన్నారు.ఏప్రిల్ 1నుండి కొత్త రేషన్ కార్డుల జారితో పాటు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుందన్నారు.కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూస్వాములకు,సినిమా యాక్టర్లకు,ఫార్మ్ ల్యాండ్ లకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు.రైతుబంధు పేరుతో వ్యవసాయ పరికరాలపై ఉన్న సబ్సిడీని ఎత్తివేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిజమైన రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వాలని రూ.6 వేలు అందిస్తుందన్నారు.ఆత్మీయ భరోసా కింద ఉపాధి హామీ కూలీలకు సైతం ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నామన్నారు.రాజీవ్ యువ వికాస్ కింద రూ.4 లక్షలు సబ్సిడీ ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు.ఏడాది కాలంలోనే 50 వేల ఉద్యోగాల భర్తీతో పాటు మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు.నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వేసవి కాలానికి ముందే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు.ప్రకృతి సహకరించినప్పటికీ వర్ష భావం తగ్గడం వల్ల రాష్ట్రంలో నీటి కొరత ఏర్పడిందన్నారు.ప్రతిపక్షాలు దీనికి కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు.ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత ఉన్నచోట పంట సాగుకు,త్రాగుకు నీరు అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి ముందస్తుగా కార్యాచరణాలు చేయడం జరిగిందన్నారు.ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ నాయకులు రమేష్ చౌహన్,తాహెర్ అలీ,ముంతాజ్ పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం వి జగదీశ్వర్ గౌడ్

**-శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం..**

**శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):**

గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్/గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మొదటి స్టాండింగ్ కమిటీ సమావేశంలో సభ్యులను సన్మానించిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి.అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అభివృద్ధి పనులపై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి,జి.హెచ్.ఎం.సి కమీషనర్ ఇలావర్తి కి వినతిపత్రాన్ని అందించిన స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి నాయకత్వంలో హైదరాబాద్ రైజింగ్ పేరిట ప్రపంచస్థాయి ప్రమాణాలు కల్పించాలని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు సాగుతోందని అన్నారు.తనపై నమ్మకంతో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించినగ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు,నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో, మంత్రి నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని అయినా తెలిపారు..



# రంజాన్ మాసం పురస్కరించుకొని 27న ఇఫ్తార్ విందు.

**-శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**


**కల్హే ర్.23.మార్చ్. ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 27వ తేదీ గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఇఫ్తార్ విందులో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం,మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు . ఆదివారం శాసనసభ్యుల స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 31వ తేదీన రంజాన్ ఉపవాస దీక్షలు పూర్తవుతుందున మైనార్టీ ముస్లిం సోదరుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ముస్లింలు అధిక సంఖ్యలో ఇఫ్తార్ విందుతో పాటు భోజన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, రమేష్ చౌహాన్,నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహేర్ అలీ ,మాజీ ఎంపీటీసీ



ముంతాజ్, ముస్లిం యాక్షన్ కమిటీ బాధ్యులు మైనొద్దీన్ ఖురేషి,సుబూర్,వాజీద్,యాదుల్ ఖురేషి,సర్దార్,గౌస్ చిస్తీ, షరీఫ్ పటేల్,మైనారిటీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షారుఖ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గురు మందిర వార్షికోత్సవానికి ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి ఆహ్వానం



**చేవెళ్ల మార్చ్ 23(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మండలంలోని గొల్లగూడ గ్రామంలో ఉన్న శ్రీ సాందీప అచల ఋషి పరిపూర్ణ గురు మందిర వార్షికోత్సవంతో పాటు, శ్రీ సచ్చిదానంద సాయనార్యుల 51వ వార్షికోత్సవ కార్యక్రమాలు వచ్చేనెల 2న (ఏప్రిల్ - 2) నిర్వహిస్తున్నట్లు గురుమందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం తెలిపారు. గురు మందిర వార్షికోత్సవ కార్యక్రమాలకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నాగుల శంకర్ గురు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, శంకర్, ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్, మచెందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అభి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

**శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):**




సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో 389 మంది నేరస్థులు పట్టుబడ్డారు.మొత్తం 315 ద్విచక్ర వాహనాలు, 13 త్రిచక్ర వాహనాలు, 59 నాలుగు చక్రాల వాహనాలు మరియు 2-హెవీ వాహనాలు.200 ఎం జి/100 ఎం ఎల్ ,500 మద్య రక్తంలో ఆల్కహాల్ సాంద్రతలు (ఏ బి సి) కలిగి ఉన్న 26 మంది నేరస్థులు పట్టుబడ్డారు, 11 మంది 500/100 ఎం ఎల్ ఎక్కువ రక్తంలో ఆల్కహాల్ సాంద్రతలు (ఏ బి సి) కలిగి ఉన్న నిందితులు పట్టుబడ్డారు.పట్టుబడిన వారందరినీ హైంశాఖ కోర్టు ముందు హాజరు పరుస్తారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రజలను చంపే ప్రమాదాలకు కారణమైతే, అటువంటి వ్యక్తులను అరెస్టు చేసి భారతీయ న్యాయ సంహిత2023 హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య సెక్షన్ 105 కింద జైలుకు పంపుతారు, దీనికి గరిష్ట శిక్ష 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది.

## తెల్ల దొరల గుండెల్లో నిద్రపోయిన భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**-డి వై ఎఫ్ ఐ, సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు ఘన నివాళి**



**బాలానగర్, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**

భారత స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన ప్రాణత్యాగం నేటితరం యువతకు స్ఫూర్తి దాయకమని డి వై ఎఫ్ ఐ బాలానగర్ మండల కార్యదర్శి చైతన్య పేర్కొన్నారు. ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగత్ సింగ్ కు పూలమాలలు, పువ్వులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'భగత్ సింగ్ అమర్ రహే' అంటూ నినాదాలు ఇచ్చారు. భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్, రాజా గురు ముగ్గురూ నవ్వుతూ ఉరికంబం ఎక్కిన గొప్ప స్వాతంత్ర సమర యోధులు అన్నారు. వారి మరణం భారత దేశ ప్రజల్లో ఎంతో స్వాతంత్ర స్ఫూర్తి, చైతన్యం నింపిందన్నారు. నేటి యువత వారి త్యాగాలను తెలుసుకుని సామాజిక బాధ్యతతో దేశభక్తితో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం మేధావులు భగత్ సింగ్ చేసిన త్యాగాలను సమాజంలో చాటి చెప్పాలన్నారు. ప్రాథమిక పాఠశాల పాఠ్యపుస్తకాలలో స్ఫూర్తి నింపే భగత్ సింగ్ పాఠ్యాంశం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, మురళి, మహిళలు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## దేశానికి గర్వకారణమైన మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**-సామాజిక నాయకుడు కొఠారి నర్సింలు. పండరి**



**కల్హే ర్.23. మార్చ్ . ప్రజా జ్యోతి**

ఉ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం ఊరువాడ లలో వచ్చే ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల పూలే-అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయాలని, వివిధ ప్రజా సంఘాల, సామాజిక సంఘాల నాయకులు కాన్షిరాం, కొఠారి నర్సింలు, భీమ్సేన,పండారి,యస్.నర్సింలు, రమేష్,జంబల్ సంతోష్, మహిపాల్, రఘు, గణపతి, ప్రశాంత్, ఏక్నాథ్,విజయ్,తదితరులు స్థానిక అంబేద్కర్ భవన్లో సమావేశమై తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 1వ తేదీన స్థానిక అంబేద్కర్ భవన్ లో జయంతుల సందర్భంగా అన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, బైక్ ర్యాలీ మరియు సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి అన్ని ప్రజాసంఘాల నాయకులు యువకులు, మేధావులు, ఉపాధ్యాయులు ,పెద్ద ఎత్తున వచ్చి జయప్రదం చేయాలని, పిలుపునిచ్చారు.

## కర్షక ఆర్గానిక్ స్టోర్ ను ప్రారంభించిన

**-రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 23 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల సెంట్రల్ పార్క్ ఫేస్ -2 లో నూతనంగా ఏర్పాటు చేసిన కర్షక ఆర్గానిక్ స్టోర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన వెలిగించి స్టోర్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్ నీ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు.ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లారెడ్డి, గంగాధర్, నాగేశ్వర రావు, శ్రీనివాస్ రావు, ప్రసాద్, వైజయంతి, నీలిమ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యూ-25 సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**




హై పర్ఫార్మెన్స్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ ఐక్యూ-25 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్(సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారత దేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్ కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమాన్లు ఐక్యూ అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఐక్యూ డాట్ కామ్ ద్వారా మార్చి 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# శ్రీ మేధా డిజి స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 23 (ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మిధాని కాలనీ లో శనివారం శ్రీ మేధా డిజి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా శ్రీ మేధా డిజి స్కూల్ యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేలా వ్యక్తిగత శ్రద్ధ కనబరుస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం శ్రీ మేధా డీజీ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ మేధా డీజీ స్కూల్ పై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడిందని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమవంతుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా నేటి సమాజంలో విద్యార్థులు పోషించవలసిన పాత్ర గురించి వివరిస్తున్నామన్నారు. తమ స్కూల్లో విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,విద్య బోధన చేసిన స్కూలుకు పేరు తీసుకువచ్చి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు




ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి విచ్చేసిన సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ మేధా డీజీ స్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేధా డిజి స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అక్షదీప్ జూనియర్ కాలేజ్ చైర్మన్ మహమ్మద్ అక్రమ్ అలీ, ఎస్సీఐ తెలంగాణ సభ్యులు కే. నెహ్రూ నాయక్,బాల్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విప్లవ నిప్పుకణం భగత్ సింగ్

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు**

**చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):**

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని గడగడలాడించిన స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ...అతి చిన్న వయసులో నునూగు మీసాల నవయవ్వనంలో దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. వారి మరణం దేశ ప్రజలో స్వతంత్ర స్ఫూర్తి చైతన్యం నింపింది అన్నారు. ప్రతి ఒక్కరు వారి స్ఫూర్తితో విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేస్తుందన్నారు. ఈ





కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు,సమీర్, చందు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు చరణ్ గౌడ్, తేజ, మురారి, గాయత్రి ,శిరీష, మౌనిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# సాయి తేజా పుట్టినరోజు శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి)**



సాయి తేజా పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు. సాయి తేజ తమ జీవితంలో ఎన్నో సవాళ్లను అధిగమించి, అందరితో సమానంగా ప్రేమ, ఆత్మవిశ్వాసం మరియు కఠినమైన కృషి ద్వారా తన స్థానాన్ని నిర్మించారు. ఆయన సంపన్నమైన వ్యక్తిత్వం, మంచి నైతిక విలువలు, మరియు సమాజానికి చేసిన సేవలు అనేకమంది అందరికీ మార్గదర్శిగా నిలిచాయి. ఈ ప్రత్యేకమైన రోజున, సాయి తేజ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయనకు ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్న జీవితాన్ని అందించాలని ఆకాంక్షిస్తున్నాము. వారి జీవితంలో ప్రతి రోజు మంచి సంతోషం మరియు ప్రశాంతత నిండినట్లుగా ఉండాలని కోరుకుంటున్నాం.సాయి తేజా ఈ అద్భుతమైన పుట్టినరోజు, ఆయన వ్యక్తిగత, సామాజిక, మరియు వృత్తిపరమైన లక్ష్యాలను ఇంకా అధిగమించి, మరింత గొప్పతనాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.



# అబ్బాయిలను తల్లిదండ్రులు బాధ్యతగా పెంచాలి







**-మహిళలను గౌరవించేలా అవగాహన కల్పించాలి**

**-బాలికల భవిష్యత్తుకు భరోసానిద్దాం**

**-సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యాలయం ప్రారంభం**

**మార్చ్ 23(ప్రజా జ్యోతి)**

సమాజంలో బాలికల భవిష్యత్తుకు రక్షణ నిస్తూ, వారికి భరోసాను ఇద్దామని ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ అన్నారు. అదివారం ఎర్రమంజిల్ లో సేవ్ ద గర్ల్ చైల్డ్ కార్యాలయాన్ని చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సమాజంలో బాలికలు, మహిళలపై రోజురోజుకు అఘాయిత్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయన్నారు. నేటి సమాజంలో అమ్మాయిలను ప్రతి తల్లిదండ్రులు ధైర్యంగా పెంచాలన్నారు. అబ్బాయిలను కూడా బాధ్యతగా, ఆడపిల్లలను గౌరవించాలనే పెంచాలని అన్నారు. సేవ్ ద గర్ల్ చైల్డ్ నుంచి ఆడపిల్లల రక్షణపై అవగాహన కల్పిస్తూ, వారి భద్రత కోసం పాటు బడాలన్నారు. అనాది కాలం నుంచే మనం భూమిని మాతగా పూజిస్తూ వస్తున్నామని, మనిషి మనుగడలోని ప్రతి సంధర్బంలో మహిళలే ప్రముఖ పాత్ర అన్నారు. మగజాతికి జన్మనిచ్చిన మహిళలకు మనమెంతో రుణపడి ఉన్నామని, అలాంటి మహిళలను మనం నిత్యం గౌరవిస్తూ వారి ఉన్నతికి పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కృష్ణ, డా. స్రవంతి, డాక్టర్ చక్రపాణి, సౌజన్య, గీత, స్వప్న, అపర్ణ, శరణ్య, సునిత, హిమబిందు, పద్మజ, కొమటి రమేశ్ బాబు, బి. రాజేశ్, గంగాధర్, హరి ప్రకాశ్, కొన్నె దేవేందర్, జంగయ్య, కొక్కుల ప్రశాంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి గుండాలు తొక్కుతున్న శివసత్తులు, పోతురాజులు



**మొయినాబాద్, మార్చి23:(ప్రజా జ్యోతి )**

బీర్లోళ్ల డోలు వాయిద్యాలు ఒగ్గోళ్ల మంత్రోచ్చరణల మధ్య మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవం కమనీయంగా....ఎంతో రమణీయంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి నైవేద్యంతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని మల్లిఖార్జున స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మల్లిఖార్జునస్వామి కల్యాణం నిర్వహించారు. మహిళలు బోనాలు చేసి ఒక కిలో మీటర్ దూరం వరకు బోనమెత్తి ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి బోనంలోని నైవేద్యాన్ని సమర్పించారు. పోతురాజులు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకులు డ్యాన్సు డోలు వాయిద్యాల మధ్య బోనాల ఊరేగింపు సాగింది. అదే విధంగా ఎల్లమ్మ అమ్మవారికి భక్తులు బోనాలను సమర్పించారు. మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవం, బోనాల ఊరేగింపులో గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. మల్లిఖార్జునస్వామి ఆలయం ముందు ఏర్పాటు చేసిన అగ్గి గుండాలను పోతురాలు, శివసత్తులు తొక్కారు. కన్నుల పండువగా మల్లిఖార్జునస్వామి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,






# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 23(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ బి ,ఎస్ ,ఆర్ ,విల్లాస్ లో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ రోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ మర్యాదపూర్వకంగా కలిసి వారి సమ్యసలు పై వినతిపత్రం ఇచ్చి వినపించుకోగా అంతరం హన్మంతన్న సదరు కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగ రావు ,మరియు బి.ఎస్.ఆర్,స్ శ్రీహరి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు వేణు గోపాల్ , జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి , రాజ్ కుమార్ ,సురేష్ కుమార్ ,రామ రావు ,అవినాష్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# రాష్ట్రంలో సంఘ్ కార్యకలాపాలను విస్తరిస్తాం


**-జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే**



**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో జెన్ సేవా సంఘ్ కార్యకలపాల విస్తరణలో భాగంగా ప్రతి నెలా పెద్ద సంఖ్యలో సభ్యులను చేర్చుకోవాలని సంఘ్ పరివారానికి జన్ సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అల్వాల్ రీజినల్ అధ్యక్షుడు మహేందర్ సింగ్ పితావత్, తిరుమలగిరి రీజినల్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ కుమావత్ నాయకత్వంలో నార్త్ జోన్ జోనల్ అధ్యక్షుడు రాధే శ్యామ్ రాయ్ యాదవ్ మార్గదర్శకత్వంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్ సేవా సంఘ్ ఉపాధ్యక్షుడు గోవింద్ తివారీ, ప్రధాన కార్యదర్శి రాజీవ్ చౌబే, ఉత్తర డివిజన్ డివిజనల్ అధ్యక్షుడు రాధేశ్యామ్ రాయ్ యాదవ్, మహేందర్, బస్తా రామ్ కుమావత్, నేమిచంద్ గోయల్, సునీల్ పవార్, ధర్మ రామ్, దినేష్, కిషన్ దేవాసి తదితరులు ఇందులో పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతకు అపార నష్టం





చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):

పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు అపార నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని సాయి రెడ్డి గూడ గ్రామంలో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గ్రామానికి చెందిన సత్తయ్య తనకు ఉన్న 3 ఎకరాల పొలంలో కాకరకాయ పందిరి టమాట బంతిపూలు కిరాలు చిక్కుడుకాయ పంటలు వేశారు. అకాల వర్షానికి పంట మొత్తం నాశనం అయిందని ప్రభుత్వం ఆదుకోవాలని సత్తయ్య ప్రభుత్వం అని కోరారు.

# యువత భగత్ సింగ్ ఆదర్శంగా తీసుకోవాలి

– పిడిఎస్యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం



చేవెళ్ల మార్చి 23(ప్రజా జ్యోతి):

షాహిద్ భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో యువకులు దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జైపాల్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ... నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి యువతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం సంఘం నిర్మాణం చేసి పోరాటాలు నిర్మించాలన్నారు. వారి ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రతి ఒక్కరు వారి చరిత్ర తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభిలాష్, శివ శంకర్, రామకృష్ణ, శివ కుమార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవం

-ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

-ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



వనస్థలిపురం ఎఫ్ సీ ఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహబిలిటేషన్ కేంద్రాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన పరికరాలతో ఈ సెంటర్ ను ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్ రాజేందర్ రెడ్డి, డా. బి విజయ్ కుమార్, డా. కే కిషోర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని వారు కోరారు. రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆరోగ్యాన్ని రక్షించే విధంగా వారికి భరోసా కల్పించాలని అన్నారు. జీ వీ కే ఆర్ గౌడ్ మాట్లాడుతూ వైద్యం అందరికీ అందుబాటులోనే ఉంటుందని పేద మధ్యతరగతి కుటుంబాలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని పక్షవాతం వచ్చిన వారికి కాళ్లు చేతులు పడిపోయిన వారికి ఎలాంటి యాక్సిడెంట్లు అయినా ఆర్థో ఫిజీషియన్ 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఏసీ నాన్ ఏసీ ఉంటాయని అందరికీ సేవలు చేసే విధంగా ఫిజియోథెరపీ కీమోతెరఫీ అర్హులైన ప్రొఫెషన్స్ డాక్టర్ల చేత వైద్యం చేయబడునని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్ కుమార్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ కృష్ణారెడ్డి వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి దీక్షిత్, పలు పార్టీలకు చెందిన నేతలు, నాయకులూ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక ఘట్టం





-ఏ ముఖ్యమంత్రి తీసుకొని నిర్ణయం రేవంత్ రెడ్డి తీసుకున్నారు

-బడుగు, బలహీన వర్గాలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే

-బిజెపి, బీఆర్ఎస్ దొందు దొందే

-చీకట్లో అలై బలై పగట్లో తిట్ల వర్షం...ఆ పార్టీల నిజ స్వరూపం

-ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

-మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ

కూకట్ పల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర తిరగ రాశరని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ, ఎస్సీ బిల్లుల ఆమోదాన్ని హర్షిస్తూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ తూము వినయ్ కుమార్, తూము మనోజ్ కుమార్, సాధు ప్రతాపరెడ్డి, గూడెపు నాగరాజు, జి.వి.ఆర్, హాసీతోచర్, , తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, పుష్ప రెడ్డి, పనింద్ర, ప్రకాష్, సంతోష్, శంకర్, శివ చౌదరి, పొడుగు అప్పారావు, బండి సుధా, పొన్నం రజిత, మారుతి, జోజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

జగదేవపూర్:మార్చి23(ప్రజాజ్యోతి)



ఉమ్మడి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందరావు జన్మదిన సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎంపీ నివాసంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల యువ నాయకులు శ్రీధర్, గణేష్, బాలరాజ్, శ్రీకాంత్, నేతలు ఎంపీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అలిండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి**

**-ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండలం మాజీ అధ్యక్షులు షాబాద్ ప్రవీణ్**

మొయినాబాద్ మర్చి 23 ( ప్రజా జ్యోతి)



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పేదల ప్రక్షాళన ఉండి పోరాడుతూ బోధించు సమీకరించు పోరాడు నినాదంతో యువకులను చైతన్యపరుస్తూ సమాజంలో కత్తి కంటే పదునైనటువంటి ఆయుధం జ్ఞానం అని ఆ దిశగా ప్రతి యువత ముందుకు సాగాలని మొయినాబాద్ మున్సిపాలిటీ లో ఆదివారం నాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇందులో భాగంగా గ్రామ పెద్దల జి. వరప్రసాద్ జి. ప్రమోద్ పీ పరమేష్ జి. శ్రీకాంత్ డి. శ్రీకాంత్ .కే శ్రీనివాస్ డి. ప్రదీప్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా డి. మహేష్ ఉపాధ్యక్షులుగా కే ఆనంద్ జనరల్ సెక్రెటరీగా డి. ప్రదీప్ జాయింట్ సెక్రటరీగా డి. అంకిత్ కోశాధికారిగా. కే. శాంతి కుమార్ అడ్వైజర్స్ గా :- జి శ్రీకాంత్, కే.శ్రీనివాస్ జి. ప్రమోద్ డి.జి వరప్రసాద్ డి. శ్రీకాంత్ పి.పరమేష్, తదితరులు పాల్గొన్నారు,

# ఇంద్రప్రస్థ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అబ్దుల్లాపూర్మెట్ మార్చి 23 (ప్రజా జ్యోతి)




ప్రతి మహిళ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించి మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని ఇంద్రప్రస్థ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమెన్ వింగ్ అడ్వైజర్ లయ కాలం శెట్టి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డే లాంగ్ ఎగ్జిబిషన్, కల్చరల్ ప్రోగ్రామ్స్, గేమ్స్, ఫెలిసిటేషన్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ సీనియర్ సిటిజన్స్ 22 మంది మహిళలను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయ కాలం శెట్టి మాట్లాడుతూ తమ కాలనీ తో పాటు పరిసర కాలనీలో చిరు వ్యాపారాలు నిర్వహించే మహిళలను ఏకతాటి పైకి తీసుకువచ్చి వారి వ్యాపారంలో మరింతగా రాణించి వృద్ధిలోకి వచ్చి వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూతని అందించాలని లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో స్టాల్స్ ను ఏర్పాటు చేసి వ్యాపారంలో మెలకువ లపై వారికి అవగాహన కల్పించేలా ప్రయత్నించడం జరిగిందన్నారు.ఎగ్జిబిషన్తో స్టాల్స్ ఏర్పాటు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. మొదటిసారిగా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమిష్టి కృషితోనే ఈ కార్యక్రమం విజయవంతం అయిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం నాయకులు లయ కాలం శెట్టిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేందర్ రెడ్డి, చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి నాయకులు వనపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి విచ్చేసిన సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# యువత భగత్ సింగ్ భావజాలాన్ని అందిపుచ్చుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర మాజీ సభ్యుడు దయానంద్ రెడ్డి**

జగదేవపూర్:మార్చి23(ప్రజాజ్యోతి)



నేటి యువత దేశ మహనీయులు , అమరవీరులు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకుని భగత్ సింగ్ భావాజాలన్ని అందిపుచ్చుకోవాలని సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంక్విలాబ్ జిందాబాద్.. భగత్ సింగ్ అమర వీరుల ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దయానంద్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఉరికోయ్యాలను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భగత్ సింగ్ భావజాలాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాద శక్తులు పెరిగిపోతున్నారని, వారి వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని వివరించారు. దేశం సంరక్షణ కోసం భగత్ సింగ్ గురుదేవ్ సుఖదేవ్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. బడుగు బలహీన వర్గాలకు పేదలకు న్యాయం జరగాలంటే విప్లవం, సామ్యవాదం, లౌకికవాదం, సోషలిజంతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి సేవలను గుర్తించి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, సిపిఐ నాయకులు బిక్షపతి, రాజేశం, రామకృష్ణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, అంజిరెడ్డి, సైదయ్య, ఎల్లయ్య, ఐలయ్య, కృష్ణమూర్తి, లింగం, ఎల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నేతలు సత్తయ్య, శంకర్, రాజిరెడ్డి, వివిధ పార్టీల నేతలు ఎల్లయ్య, లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి



సిద్దిపేట( ప్రజా జ్యోతి)

సిద్ధిపేట నియోజకవర్గ అభివృద్ధిని ఎంఎల్ఏ హరీష్ రావు గాలికొదిలేసి ,కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్యప్రచారాలు చేస్తూ కాలమెల్లదీస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు.ఆదివారంనాడు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు కు సిద్దిపేట నియోజక వర్గంలో కేవలం కమిషనులు వచ్చే పనులు మాత్రమే చేసి అభివృద్ధి పట్టించుకోలేదని ,ఇప్పుడు పూర్తి స్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రాజకీయాలు చేస్తూన్నాడని మండిపడ్డారు.కేవలం కాంగ్రెస్ పార్టీని,సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని ,కాంగ్రెస్ పార్టీపై కానీ సీఎం రేవంత్ రెడ్డి పై అవాక్కులు చెవాక్కులు పేలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు .కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు .కాంగ్రెస్ పార్టీతో సబండ వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ,ఎస్సి రిజర్వేషన్ బిల్లు తేవడం చారిత్రాత్మకం నిర్ణయం అన్నరు.సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ కోరిమి రాజు ,మందపల్లి సంపత్ ,కల్లూరి నర్సయ్య ,నరేష్ ,మధు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం అవకాశం కల్పించాలి



నంగునూరు( ప్రజా జ్యోతి)

తిమ్మాయపల్లి రెడ్డి సంఘ సభ్యుల డిమాండ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల యువకులకు మాత్రమే అవకాశం కల్పించడం జరిగింది. ఈ పథకంలో నిరుపేద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన యువకులకు కూడా అవకాశం కల్పించాలని తిమ్మాయపల్లి రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాల యువకులు ఉన్నారు. వారికీ ఉపాధి లేక వలస వెల్లి బతుకుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. ప్రభుత్వం ఈ విషయం దృష్టిలో ఉంచుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ప్రాదిపాదికన కాకుండా రేషన్ కార్డ్ పథకం కార్డు కలిగిన ప్రతి ఒక్క యువకునికి రాజీవ్ వికాసం పథకంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని రెడ్డి సంఘ సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రెడ్డి సామాజిక వర్గ యువకులు పాల్గొన్నారు

## పల్లా తోనే పల్లెలు...పట్టణాలు అభివృద్ధి

**-మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చంటి**

చేర్యాల ప్రజాజ్యోతి:



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తోనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంటి మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సీసీ రోడ్ల నిర్మాణానికి పెద్ద సంఖ్యలో నిధులు మంజూరు చేయించిన ఘనత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిదే అన్నారు.జనగామ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ తమ నీలిమ ఆస్పత్రి నుంచి జనగామ నియోజకవర్గంలోని పార్టీలకతీతంగా ప్రజలకు ఉచిత వైద్య సేవలందిస్తున్నారని చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.

## 25న చేర్యాలలో సీపీఐ శత వార్షికోత్సవ సభ

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



చేర్యాల ప్రజాజ్యోతి:

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వంద సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా ఈనెల 25న పట్టణంలో వార్షికోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామ సీపీఐ, ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాల సీపీఐ ఎన్నో పోరాటాలు త్యాగాల చరిత్ర కలిగిన పార్టీగా పేద మధ్యతరగతి కష్టజీవుల పక్షాన నిలబడి భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దేశ్ ముఖ్ దొరలను, రజాకారులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన చరిత్ర సీపీఐదే అన్నారు. స్వాతంత్ర్య, తెలంగాణ ఉద్యమాలలో కీలకపాత్ర పోషించిందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన సీపీఐ వార్షికోత్సవ సభ ఈనెల 25న చేర్యాల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉడుత సత్యనారాయణ, బోయిని రాజు, కదారి కనకయ్య, కోయినేని యాదయ్య, బోయిని మల్లేశం, యాచరేని మల్లేశం, బోయిని యాదయ్య, బూర్గుల వీరయ్య, కోయినేని శ్రీను, కోయినేని మల్లయ్య, కోయినేని కనకయ్య, అమరగొండ రాజు, రేసు యాదయ్య, బోయిని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల క్రితం ఒకే కళాశాలలో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





రాయపోల్ మార్చి 23 ప్రజా జ్యోతి:

పూర్వ విద్యార్థులు వారంతా కలిసి 50 సంవత్సరాల క్రితం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కలసి చదువుకున్నారు.రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామంలో 1972- 75 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు సిద్దిపేటలో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా వడ్డేపల్లిలో కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, తమ అభిప్రాయాలను ఒకరినొకరు మధుర జ్ఞాపకాలను తట్టుకుంటూ సంతోషంగా గడిపారు . అలాగే తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నందిని సిధారెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాలు డిగ్రీ చదువుకున్న వారందరినీ గుర్తుంచుకొని కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ జగన్మోహన్ రెడ్డి , గాల్ రెడ్డి,నాగభూషణం,అంజయ్య, జయసూర్య , రామచందర్ రెడ్డి, నరసింహారెడ్డి పలువురు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి ):

హుస్నాబాద్ లక్ష్మి గార్డెన్స్ లో 1974-75 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. 1974-75 బ్యాచ్ జూబ్లి వేడుకలలో భాగంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల తరువాత వేడుకలు జరుపుకోవడం అరుదు అని 75 సంవత్సరాల వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్న అన్నారు. మీరు చదువుకున్న పాఠశాల లో మార్పులు తెస్తున్నాని మీరు పూర్వ విద్యార్థులుగా సహకారం అందించాలన్నారు. పాఠశాల కు సౌకర్యాలు పెరుగుతున్నాయని, ట్రెయిన్డ్ టీచర్లు ఉన్నారని విద్యార్థుల సంఖ్య తగ్గుతుందన్నారు. స్కూల్ కరెంట్ బిల్లు కూడా ప్రభుత్వమే కడుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మీది సమస్యలు పరిష్కారం చేసే బాధ్యత నాదన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలి మిలాగ అందరూ ఉత్సవాలు జరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని 75 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని వెల్లడించారు.



# గీతా కార్మికులకు కాటమయ్య రక్షక కిట్స్ పంపిణీ







**-తాటి చెట్లు ఎక్కే వారు మాత్రమే రక్షణ కవచాలు తీసుకోవాలి**

**-వినియోగించి ప్రమాదాల నుండి రక్షణ పొందాలి**

**-రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో కాటమయ్య రక్షక కవచములు (సేఫ్టీ కిట్స్) పంపిణీ కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాటమయ్య రక్షక కవచాలు ఎలా ఉపయోగించాలి అనే దానిపై శిక్షకులు వివరణ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో 300 రెండవ దశలో 500 కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గీతా కార్మికులు రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలన్నారు. మొదటి దశలో 10 వేలు, రెండవ దశలో 10 వేలు పంపిణీ జరుగుతుందని మూడవ దశలో కూడా 10 వేలు పంపిణీ చేస్తాం అన్నారు. శిక్షణ ఇచ్చిన తరువాతనే కాటమయ్య కిట్స్ పంపిణీ జరుగుతుందని ఇది చాలా రిస్క్ ఉన్న వృత్తి అని ఇది పెట్టుకొని తడిచెట్లు ఎక్కితే ప్రమాదం జరగదన్నారు. జూన్ తరువాత తెలంగాణలో 40 లక్షల తాటి ఈత మొక్కలు పెంపకం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చెరువు, కట్టలు, స్థలాలు ఏర్పాటు చేస్తుందని బోర్లు సంక్షన్ చేస్తాం అన్నారు. మొక్కలు పెంచి పెరిగేలా చేయాలన్నారు. ఫారెస్ట్, ఎక్సైజ్, పంచాయతీ రాజ్ చెట్లు పెంచి పెరగడానికి నీళ్ళు పోయడానికి గీతా పారిశ్రామిక శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత తాటి మొక్కలు పెంచడానికి మీరు అని సిద్ధం చేసుకోవాలన్నారు. మంచి కల్లు దొరుకుతుంది అనేలా మీ దగ్గర ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వాళ్ళకి ఈ పథకం ప్రారంభమైందని 50 వేల నుండి 5 లక్షల వరకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. హైదారాబాద్ లో ఉన్న నీరాకేఫ్ టూరిజం నుండి గీతా పారిశ్రామిక కార్పొరేషన్ కు అప్పగించడం జరిగిందని మన గీతా కార్పొరేషన్ వారే దీనిని నడపనున్నారన్నారు. కాటమయ్య రక్షక కవచాలు తాటి చెట్లు ఎక్కేవారు మాత్రమే తీసుకోవాలని దానిని వాడండి ప్రమాదల నుండి రక్షణ పొందండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ పెరుమండ్ల నర్సాగౌడ్, గీతా కార్పొరేషన్ ఎండి ఉదయ్, హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తిరుపతి రెడ్డి, బోయిని నిర్మల, సుధాకర్, గీత కార్మికులు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్ , తదితర అధికారులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యం గా ముందుకు సాగుతున్నాం





**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట మార్చ్23( ప్రజా జ్యోతి ):**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో గ్రామభివృద్ధి లక్ష్యం గా ముందుకు సాగుతున్నామని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో మండలంలోని వెంకట్రావుపేట బందారి రాజగౌడ్ నివాసం నుండి పోచమ్మ దేవాలయం వరకు %చీ=జు+టా% లో మంజూరైన రూ: 10 లక్షల సీసీ రోడ్డు పనులను గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించడం జరిగింది. మాజీ సర్పంచ్ జీడిపల్లి అంజమ్మ ప్రతాప్ రెడ్డి హయాంలో గ్రామభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందని, పదవి ఉన్నా లేకున్నా రాజకీయాలకు అంతీతంగా గ్రామభివృద్ధి కి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్బంగా మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు తో పాటు ఇటీవల గ్రామ మత్స్య శాఖ చైర్మన్ గా ఎన్నికైన కత్తుల నరేష్, ముదిరాజ్ సంఘం పెద్దలుగా ఎన్నికైన నాగులపల్లి కనకయ్య, ఎంగలి సత్తయ్యలతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం కు సహకారం అందించిన తమ్మలి యాదయ్య లను సన్మానించడం జరిగింది.. కార్యక్రమం లో నాయకులు డబ్బికారి పెంటోజీ, జంగం పెంటయ్య, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, ఓలపు సత్యనారాయణ, సిరిసిల్ల రాజేష్, పులిగారి శివయ్య, కొమురయ్య, సుతారి రాములు, ఈదుగళ్ల పర్శరాములు, బెజ్జనమైన రవి, శివలింగం, ఎంగలి సత్తయ్య, జహంగీర్, పులిగారి లక్ష్మణ్, సందీప్, గణేష్, నర్సింలు, స్వామి, శ్రీకాంత్, భాస్కర్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు..

## ఆర్యవైశ్య భవనం ఏసీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్






**హుస్నాబాద్, మార్చి 23 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య భవనం ఏసీ కమ్యూనిటీ హాల్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైశ్య భవనం ఏసీ కమ్యూనిటీ హాల్ కు ప్రభుత్వం నుండి 45 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఏసీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్య వైశ్యులు మరిన్ని డబ్బులు వేసుకొని ఈ ఫంక్షన్ హాల్ పూర్తి చేసుకున్నారన్నారు. హుస్నాబాద్ లో పలు విద్య సంస్థలు, పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వ్యాపారాలు మరింత అభివృద్ధి జరగాలన్నారు. హుస్నాబాద్ లోనే అన్ని రకాలుగా దొరికేలా వ్యాపారాలు ఉండాలన్నారు. అందరూ హుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఇతర ముఖ్య నేతలు, ఆర్యవైశ్య సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 108 పైలెట్ మృతి చెందడంతో ఆర్థిక సహాయం చేసిన తోటి మిత్రులు.....




**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 23**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహ్మద్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి చెందడంతో కౌడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 1999బి2000 బ్యాచ్ మిత్రులందరికీ కలిసి వారి కుటుంబ సభ్యులకు రూ.20,000 నగదు అందజేశారు. శ్రీనివాస్ 12 సంవత్సరాల నుండి కౌడిపల్లి, నర్సాపూర్ మండలాలలో 108 పైలెట్ గా చేశారు.

# వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు చింతకింది మంజూరు**

రాయపోల్ మార్చి23 ప్రజా జ్యోతి.



అకాల వర్షాలతో రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకొని పంట నష్టం వివరాలు సేకరించాలని ఉమ్మడి దౌల్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ యాసంగిలో సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతూ పంటలను సాగు చేసి చేతికి వస్తున్న సమయంలో వర్షాలు కురిసి మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని. ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేసి పంట నష్టం వివరాలు సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓవైపు కరెంటు కోతలు. మరోవైపు నీటి సాగునీటి కొరతలు. అడుగంటిన భూగర్భ జలాలు వీటన్నిటిని అధిగమించి రైతులు ఎంతో శ్రమకు ఓడ్చి డ్రిప్పు తుంపర్ల సేద్యం తో పంటలు సాగు చేస్తే అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయని ఆయన ఆవేద వ్యక్తం చేశారు.రాయపోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న తో పాటు తదితర పంటలు పూర్తిగా నష్టపోయాయని. వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా వివరాలు సేకరించకుండా ప్రతి ఏఈఓ క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని ఉమ్మడి దళిత మండలం సీనియర్ నాయకులు చింతకింది మంజూరు డిమాండ్ చేశారు.

# జాతరలో తప్పిపోయిన అబ్బాయిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




కొమురవెల్లి మార్చి 23,(ప్రజాజ్యోతి)

కొమురవెల్లి బ్రహ్మోత్సవాలు చివరి ఆదివారం సందర్భంగా గోవిందారం గ్రామం జగిత్యాల జిల్లా చెందిన తల్లిదండ్రులతో దేవుని దర్శనానికి వచ్చిన కాంజర్ల ప్రణవ్ తండ్రి సాయి చరణ్, వయస్సు 10 సంవత్సరాల అబ్బాయి కొమురవెల్లి జాతరలో తప్పిపోయి తిరుగుచుండగా కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్ కొమరవెల్లి ఎస్ఐ రాజు అబ్బాయిని పోలీస్ కంట్రోల్ రూమ్ కి తీసుకొని వచ్చి పబ్లిక్ అడ్రస్ ఇన్ సిస్టం ద్వారా అనౌన్స్ చేసి అబ్బాయిని వారి తల్లిదండ్రులు రాగానే విచారణ చేసి అబ్బాయిని అప్పగించడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపోల్ మార్చి 23 ప్రజా జ్యోతి

బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గూని ఎల్లం కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగిందన్నారు. కుటుంబ యజమాని మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రావద్దన్నారు. ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి



ఇప్ప మల్లేశం, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుడుం ప్రశాంత్, పాపని నరేష్, మండల కార్యదర్శి తుడుం ఇంద్రకరణ్, నాయకులు నవీన్,మాసాన్ పల్లి కనకయ్య, మాసాన్ పల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి భరోసా

**-పిఎసిఎస్ చైర్మన్ అన్నరెడ్డి వెంకట్ రెడ్డి.**

రాయపోల్/ దౌల్తాబాద్ మార్చి 23 ప్రజా జ్యోతి

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పిఎసిఎస్ చైర్మన్ అన్నరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన తుప్పతి రాజయ్య రూ.48 వేలు, దొడ్డి స్వామి రూ.13,500 వేల సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్లు ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి




సహాయనిధి పథకం ద్వారా ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, నాయకులు సూరంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో రామకోటి ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష

**-భద్రాచల రామయ్య కళ్యాణానికి సిద్దిపేట నుండి తలంబ్రాలు**

**-రామకోటి రామరాజు సేవలు అమోఘమని సన్మానం**

రాయపోల్ మార్చి 23 ప్రజా జ్యోతి




రామ నామమే ప్రాణమని ప్రతి వ్యక్తిలో ఆధ్యాత్మికతను తీసుకోస్తూ శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26సంవత్సరాల నిర్విరామ ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గారు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నాడు మార్కండేయ స్వామి దేవాలయంలో తలంబ్రాల దీక్ష నిర్వహించారు. భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజు గారికి అక్కడే అందజేషి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం సీతారామాంజనేయ సేవా సమితి వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గత 3సంవత్సరాలనుండి మా సిద్దిపేట నుండి భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలను తీసుకెళ్తున్న రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. ఇతః కార్యక్రమంలో అర్చకులు నాగేందర్, ప్రతినిధులు అయిత శ్రీకాంత్, పెందోట శ్రీనివాస్ చారి, జాప మధుసూదన్ రెడ్డి, వరాల మహేష్, తంగళ్లపల్లి నరేష్, బొందుగుల నగేష్ జీ పాల్గొన్నారు.

# జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే విమర్శలు

**-ప్రభుత్వం తనదైన అసెంబ్లీలో ప్రజల గొంతుకైనా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి:యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 23 (ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ గత పదివేల పాలనలో మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడకపోగా ప్రజల సమస్యలను ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అలాంటిది నేడు దినదినంగా మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏదైనా సరే ప్రజల సమస్యలపై చర్చించాల్సిందే అన్న భావనతో నియోజకవర్గ పేద ప్రజల సమస్యలపై అసెంబ్లీలో చర్చించిన ఘనత మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజా నాయకుడు డాక్టర్ వాకిటి శ్రీహరికే దక్కిందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్ ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ నారాయణపేట జిల్లాలో మక్తల్ నియోజకవర్గం ఒకటి ఈ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాలలో ఏ ఒక్క గ్రామంలో కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సరమైనప్పటికీ నియోజకవర్గం లో అతి జరగలేదు ఇది జరగలేదు అంటూ ప్రజలను చీటింగ్ మాటికి ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనబడటం లేదా అని వారిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. గత 10 ఏళ్ల పాలన కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మక్తల్ శాసనసభ్యులు వాకిడి శ్రీహరి నేతృత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందన్న విషయం మీకు తెలుసు అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రభుత్వంపై ఎమ్మెల్యేపై నిందలు వేయడం సరైంది కాదన్నారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరిగిన ప్రతిసారి తనకు లభించిన కొద్దిపాటి సమయంలో అసెంబ్లీలో మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ఎండ కడుతూ గొర్రెల పంపిణీలో కానీ చేప పిల్లల విషయంలో కానీ ప్రజలను మోసం చేసిన విధానం పైన బీసీ ప్రజల జీవన విధానాన్ని కళ్ళకు కట్టినట్టు ప్రభుత్వానికి వివరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాను ప్రభుత్వంలో ఉండి కూడా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యల పైన ముఖ్యంగా గొర్రెల



పంపిణీలో కురువ యాదవులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని రిజర్వాయర్లలో చేప పిల్లలు నాణ్యత పైన ఎక్కడో ఉన్న ఆంధ్రా కాంట్రాక్టర్ల దుర్మార్గాల పై చేప పిల్లల పంపిణీ విధానాన్ని పేద ప్రజల ఆత్మాభిమానాన్ని కళ్ళకు కట్టినట్టు వివరించి ఈ ప్రభుత్వంలోనైనా ఇటువంటి విధానాలను సవరించుకోవాలని అసెంబ్లీ సాక్షిగా తన గళాన్ని వినిపించిన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షల్ని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా గతంలో మక్తల్ అంటేనే తెలియని దుర్మార్గ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఉన్నారంటే దానికి కారణం ఎవరు ఇటువంటి పరిస్థితుల నుండి మక్తల్ అంటేనే అభివృద్ధి మక్తల్ అనే స్థాయికి ఈ ప్రాంతం గుర్తొచ్చే పరిస్థితి ఏర్పడింది. గెలిచిన 15 నెలల కాలంలోనే ఈ ప్రాంత అభివృద్ధి పైన ఎంతో పోరాడి నిత్యం సమస్యల పైన అభివృద్ధి పైనే తన ధ్యాస మక్తల్ అభివృద్ధిలో 150 పడకల ఆసుపత్రి మరియు ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిధుల కేటాయింపు కోర్టు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంతే కాకుండా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు సంఘం బండ బండ పగలగొట్టడానికి కావాల్సిన నిధులు నిత్యం భూ నిర్వాసితులకు కోసం మంత్రులను కలిసిన విధానం ఇవన్నీ ప్రతిపక్ష పార్టీలకు కనపడవా మక్తల్ నుండి నారాయణపేటకు ప్రధాన రహదారి విస్తరణ కోర్టు రావడం కోసం తన క్యాంపు కార్యాలయాన్ని కూడా కోర్టు కోసం అప్పగించి విధానం ఎవరి కోసం ఈ ప్రాంత ప్రజల కోసం అనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లేపల్లి రవీందర్ అన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**-సమాజ సేవలో టీం రామ్ చరణ్ సంస్థ ఎప్పుడూ ముందుంటుంది: డాక్టర్ మణికంఠ గౌడ్**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 23 (ప్రజా జ్యోతి):**




ఆదివారం సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో టీం రామ్ చరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుబంధంతో మక్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని మక్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మెగా అభిమానులు,యువకులతో కలిసి రూబెన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నిర్వహించినటువంటి రక్తదాన శిబిరంలో మెగా అభిమానులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తం డొనేట్ చేశారు. ఈ సందర్భంగా మక్తల్ రాంచరణ్ టీం సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్న ఉద్దేశంతో పలు ఆసుపత్రిలను ఎంపిక చేస్తున్న సమయంలో మారుమూల నియోజకవర్గమైన మక్తల్ కు అవకాశం




రావడం చాలా సంతోషకరమని ఈ అవకాశం కల్పించిన టీం రామ్ చరణ్ సంస్థ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో టీం రామ్ చరణ్ టీం సభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుంటుందని ఈరోజు నిర్వహించిన రక్తదాన శిబిరంలో వచ్చినటువంటి 55 యూనిట్ల రక్తాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వకుండా ఈ ప్రాంతంలో వారికి ఉపయోగపడే విధంగా నారాయణపేట ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాజేష్ గౌడ్,రాజు,హన్మంతు, బాల్ రెడ్డి, శక్తి ఫౌండేషన్ నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి,రామన్న గౌడ్,భీమేష్, శ్రీను, లోకేష్, శ్యామ్,వెంకటేష్,చెన్నయ్య గౌడ్,రవి,గోవింద్, శివప్రసాద్ రెడ్డి,అరవింద్,అంజి,మెగా అభిమానులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**నంగునూర్ ప్రజాజ్యోతి :**

నంగునూర్ మండలం సిద్దన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# మా భూములు మాకు ఇప్పించాలి

**చిన్నకోడూర్,మార్చి 23 (ప్రజా జ్యోతి):**




మండల పరిధి అల్లిపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 9 మరియు 261 లో గల దళితుల గత సంవత్సరాల క్రితం ప్రభుత్వం 1994లో ప్రోసిడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా ఎర్ర భూమయ్య మాట్లాడుతూ భూమిలో మేము ఇల్లు నిర్మించుకోవడానికి పోతే అప్పటి భూమి ఇచ్చిన పట్టాదారుల కుమారుడు తడిచిన సుమన్ రెడ్డి ఇప్పుడు అది నా భూమి అంటూ అధికారులతోనే బెదిరింపులకు గురి చేస్తున్నాడని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మా భూములు మాకు కేటాయించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భూలబ్దిదారులు మహేష్,పోచయ్య రాజావ, లచ్చవ్వ , కనుకతార, వెంకటయ్య, భూమయ్య, రాజేశ్వరి, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం

## పథకంకోసంయువతి,యువకులు దరఖాస్తు చేసుకోండి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్**

**కల్వకుర్తి,మార్చ్ 23 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ యువత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, రూ.6 వేల కోట్లతో ప్రారంభించిన ఈ రాజీవ్ యువ వికాసం పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన యువకులకు లక్ష నుండి రూ.4 లక్షల రుణం మంజూరు చేయనుంది ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.వచ్చే నెల ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని,మొత్తాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని, ఈ పథకం ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్ తెలిపారు.

# జోగిపేట బృందావన్ కాలనీ అధ్యక్షులుగా శ్రీకాంత్



**అందోలు, మార్చ్23 (ప్రజాజ్యోతి):**

జోగిపేట బృందావన్ కాలనీ 2025-27 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా అల్లే శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాత్రి కాలనీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన పాలకవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బసవ సత్య ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కోరబోయిన నాగరాజు, సయ్య సాయి, రాజేందర్ రెడ్డి, కోశాధికారిగా రవీందర్, సహాయ కార్యదర్శులుగా పురం రాఘవేందర్, శేఖర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాస గోని లక్ష్మణ్, గడ్డమీది సంతోష్, స్పోర్ట్స్ ఇన్చార్జిగా వి.బి. శ్రీనివాస్, కార్యాలయ ఇన్చార్జ్ దత్తు తోపాటు కార్యనిర్వాహక సభ్యులు, ముఖ్య సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అందోలు, మార్చ్23 (ప్రజాజ్యోతి):**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కొంతాన్ పల్లిలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు, 2007-2008 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సరదా పలకరింపులతో గత తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు, తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించారు,ఇందులో ఉపాధ్యాయులు శ్రీనివాస్ సార్, కిష్టయ్య,రవీందర్ చారి,బాబితా,శ్రీవాణి,అనురాధ, విద్యార్థులు,వినోద్,ప్రశాంత్, పి.మహేష్,యు.మహేష్,సాయి బాబా,గణేష్,రాజశేఖర్, మౌనిక,సుజాత,స్వామి, తదితరులు పాల్గొన్నారు

# అధికారుల పర్యవేక్షణతో జోరుగా కొనసాగిస్తున్న అక్రమ కలప

## -అర్ధరాత్రిలో అక్రమ కలప రవాణాకు అడ్డే లేదు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 23 :**




వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇటుక బట్టీల కోసం అడవిలో ఉన్న కలపకు ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా కలపను కొట్టుకొని వ్యాపారంగా కొనసాగిస్తున్న అక్రమార్కులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారి దగ్గర అందిందల్లా దోచుక తింటూ వారికి అండదండగా నిలుస్తున్న అధికారులు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి అడవిని కాపాడి ప్రకృతిని సంరక్షించాలని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# కొత్తగా ఎన్నికైన అఖిల భారత పద్మశాలి సంఘం కార్యదర్శి డా.పానుగంటి బాలాజికి ఘన సన్మానం

**గద్వాల మార్చి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:ఆదివారం పాలమూరు జిల్లా కేంద్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పద్మశాలి సమావేశంలో ఆదివారం రోజున అఖిల భారత పద్మశాలి సేవా సంఘం కమిటీలో పాలమూరు జిల్లాకు చెందిన డాక్టర్ పానుగంటి బాలాజీని అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా నియమితులైనందున ప్రమాణ స్వీకారం,సన్మాన కార్యక్రమము జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామి,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కామూర్త మురళి,అఖిల భారత పద్మశాలి కార్యదర్శి గడ్డం జగనాథం,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి కార్యదర్శి రామచంద్రారావు, తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి ఉపాధ్యక్షులు గద్వాల జిల్లా అధ్యక్షులు పులిపాటి వెంకటేశు,తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి గౌరవాధ్యక్షులు సత్యం,మహిళా అధ్యక్షురాలు వనం ఝాన్సీ,అఖిల భారత పద్మశాలి కమిటీ సభ్యులు భాస్కర్,తెలంగాణ పద్మశాలి కార్యదర్శి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొబ్బరి వెంకటహరి,పాలమూరు పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు,భీంపల్లి శ్రీకాంత్,మరియు పద్మశాలి కుల బాంధవులు అందరూ ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సమావేశంలో పులిపాటి వెంకటేశు



మాట్లాడుతూ,డాక్టర్ పానుగంటి బాలరాజుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ,పద్మశాలి విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని,పేద విద్యార్థులకు పై చదువులు చదువు కోవడానికి ఆర్థికంగా ప్రోత్సహించాలని ఒక సమావేశంలో తెలియజేశారు.పద్మశాలి కమ్యూనిటీలో ఉన్నవారు రాజకీయంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో పద్మశాలియులకు అత్యధికంగా స్థానాల కొరకు పోరాడాలి.అన్ని పార్టీలో ఉన్న పద్మశాలీలకు రాజకీయంగా ఎదిగే విధంగా బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.

# ఆనందోత్సహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి23**

ఐదేళ్లు కాదు.. పదేళ్లు కాదు.. దగ్గర దగ్గర నాలుగు దశాబ్దాల కిందట... పదో తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు... కాల క్రమంలో తలో దిక్కు వెళ్ళిపోయారు.. ఒక్కొకరు... ఒక్కో రంగంలో... ఒక్కో ప్రాంతంలో స్థిర పడ్డారు.. అనూహ్యంగా ఐదు పదుల వయసు (50 ం) దాటిన తరువాత పదో తరగతి వరకు కలిసి చదువుకున్న పాత దోస్తులందరు ఒక చోట కలవాలనే ఉద్దేశ్యంతో ఆదివారం తాము చదువుకున్న కౌడిపల్లి మండలం వెల్మకన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 1987-88 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శ్రీధర్, శ్రీహరి, సుకుమార్, రమేష్, తుక్యా నాయక్, బాల్ సింగ్, విష్ణు కాంత్, బద్రి, రఫియొద్దీన్, వెంకటేష్, పద్మారావు, బాలయ్య, మల్లేశం, నాగమణి, శైలజ, ఇందిర, శ్రీమతి, యశోద, భూలక్ష్మీ పాల్గొన్నారు. ఒకరి నొకరు పరిచయం చేసుకొని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ డేస్ ను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చేసిన కొంటే పనులను నెమరు వేసుకున్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న 37 ఏళ్ల తరువాత ఒకచోట చేరిన అరుదైన, అనిర్వచనీయమైన, అపురూపమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. తమకు విద్యా బుద్ధులు



నేర్పిన ఉపాధ్యాయులను సముచితంగా గౌరవించారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు కే. రాములు, శర్మ, లక్ష్మయ్య, పోచయ్య, నరేష్, కాశీనాథ్, సామేల్ పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

ఉపాధ్యాయులకు శాలువా, పువ్వుల దండలతో సత్కరించి. మెమెంటో బాహుకరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నవీన్, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ విద్యా కమిటీ చైర్మెన్ వెంకటేష్, మాజీ వార్డు మెంబర్ అశోక్ పాల్గొన్నారు. వారిని పూర్వ విద్యార్థులు శాలువాలు, పువ్వుల దండలతో సత్కారం చేసి, మెమెంటో బహుకరించారు.

# డి హెచ్ పి ఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## -జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్

**ప్రజా జ్యోతి మార్చి23**





దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం టిఎన్జీఓ భవన్ లో డి హెచ్ పి ఎస్ జిల్లా మూడో మహాసభలు ముగిశాయి.డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా బి. సంతోష, ఉపాధ్యక్షులు గా కిషన్, శ్రీనివాస్, ఎర్ర దాసు, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులు గా బిక్షపతి, వినయ్ లను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష, సంగమేశ్వర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన భూమిలేని దళితులందరికి భూమి ఇవ్వాలన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత కు వంద శాతం సబ్సిడీ పై రుణాలు మంజూరు చేసి ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రత్యేక వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు.వచ్చే నెల లో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, దినాకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మై భారత్ యువవోచ్చవ్ ఎన్వైకే ఉత్సవాలు





ప్రజా జ్యోతి మార్చి23

భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల బలి డాన్ దివస్ సందర్భంగా విద్యార్థులకు డిబేట్,,,, దేశమాత కోసం నవ్వుతూ ప్రాణాలు అర్పించిన అమరవీరులు,,,, వారి త్యాగాలను గుర్తించుకొని దేశ రక్షణకు ముందు కు రావాలి,,,,, యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ,,,, రామాయంపేట ప్రజా జ్యోతి మార్చ్ 23 భారతదేశ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని గడగలరని బ్రిటిష్ పోలీస్ కమిషనర్ను హతమార్చి దేశ ప్రజలలో యువతలో అప్పటి స్వాతంత్ర కాంక్షను ప్రేరేపించడానికి ఆ ముగ్గురు వీరులు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ తప్పించుకుంటే జీవితాంతం బతికి ఉంటామని తెలిసిన పట్టుబడి ప్రజల్లో స్వాతంత్ర పోరాటానికి దారులు వేయాలని పార్లమెంటుపై బాంబులు వేసి కావాలని దొరికిపోయి ఉరికోయలను ముద్దాడి నవ్వుతూ ప్రాణాలు ఇచ్చిన వారి గుర్తుగా మార్చి 23 బలిదాన్. దివాస్ దినోత్సవాన్ని కేంద్ర క్రీడలు యువజన సర్వీసుల అవేర్నెస్ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట నెహ్రూ యువక కేంద్రం సహకారంతో రామాయంపేట పట్టణంలో బలిదాన్ దివాసును యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ నిర్వహించింది ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని యువజ్యోతి కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఆ అమరవీరుల జ్ఞాపకాలను పంచుకొని దేశ రక్షణకు ముందుకు రావాలని కోరారు కావాలని దేశమాత కోసం నవ్వుతూ ఉరికేయాలను ముద్దాడిన ఆ ముగ్గురి సారాంశం తెలుసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ బాలికల పాఠశాల పిడి స్పందన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఉపన్యాస పోటీల్లో పాల్గొనవారికి బహుమతులు అందజేశారు

# మెదక్ నుండి రామాయంపేట కు సైకిల్ పై కలెక్టర్,,,

-బస్టాండ్ పరిస్థితిని పరిశీలించిన రాహుల్ రాజ్,,,

-సతీమణితో సైకిల్ పై కలిసి వచ్చిన కలెక్టర్,,,,

-రామాయంపేట బస్టాండ్ పరిస్థితుల్లో మార్పు రావాలి,,,,

-మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి పరిస్థితులు చక్కబెడత,,,

రామాయంపేట మార్చి 23 (విజయ క్రాంతి)

హఠాత్తుగా రామాయంపేట బస్టాండ్ లో ఉదయం ఏడు గంటలకి జిల్లా అధికారి ప్రత్యక్షం కావడంతో ప్రజలు అధికారులు ఇస్తున్నారు తీరా చూస్తే మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణం నుండి రామాయంపేట వరకు ఆయన సతీమణితో సైకిల్ పై వచ్చి బస్టాండ్ పరిస్థితులను పరిశీలించారు ఆయన కార్యదీక్షకు ప్రజలు ఆశ్చర్యపోతున్నారు విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ బస్టాండ్ పరిస్థితి మార్చాలని అకస్మాత్తుగా తెలుసుకోవాలని రావడం జరిగింది అన్నారు ఇప్పటివరకు అంతంత మాత్రంగా ఉన్న బస్టాండ్ పరిస్థితిని మార్చడానికి పూర్తిగా పనిచేస్తామని అన్నారు మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి సరి చేస్తానన్నారు 70 శాతం మహిళలు బస్సుల్లో వస్తున్నారు కనుక వారికి కావలసిన అవసరాలను కూడా సమకూర్చాలని ఆయన అన్నారు




వేసవి నీటి అవసరాల గురించి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రామాయంపేట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా బస్సులు హైదరాబాద్ నుండి ఆగడం లేదని వాటి గురించి కామారెడ్డి డిఎం తో మాట్లాడి పూర్తిగా బస్సులు నిలిపేటట్టు చేస్తానని ఆయన అన్నారు కార్యక్రమం అనంతరం బస్సులో తిరిగి సాధారణంగా వెళ్ళాడు ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ సిబ్బంది బస్ డిపో మేనేజర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మానసిక సమస్యలు దూరం

అందోలు, మార్చ్23 (ప్రజాజ్యోతి):



హనుమాన్ చాలీసా పాటించడం వల్ల మానసిక సమస్యలు దూరం అవుతాయని ఆందోల్ మండల హనుమాన్ చాలీసా పారాయణ బృందం మండలంలోని కంసానిపల్లి లో 13వ వారం హనుమాన్ చాలీసా పారాయణం సందర్భంగా ప్రకటించారు. మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో 'ఆందోల్ మండల హనుమాన్ చాలీసా పారాయణ బృందం' ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమాన్ చాలీసా మండలంలో గత కొన్ని వారాలుగా వారానికి ఒక గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు కంసాన్ పల్లి స్థానిక హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన యువకులను ఉద్దేశించి హనుమాన్ చాలీసా పారాయణ బృందం సందేశిస్తూ హనుమాన్ చాలీసా పారాయణం వల్ల హనుమంతుడి కృపతో పాటు శ్రీరాముడి ప్రత్యేక ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. చాలిసా నిత్యం పటించడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు జీవితంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు దూరమవుతాయని అన్నారు. హిందూ సోదరులను ఏకం చేసే ఏకైక తారక మంత్రం హనుమాన్ చాలీసా పారాయణం అని ప్రకటించారు. కార్యక్రమంలో మండల బజరంగ్ దల్ నాయకులు అంజి, శ్రీనివాస్, మాణిక్యం, శ్రీశైలం, ఆంజనేయులు, ప్రభు, దత్తయ్య, భాగేష్, పాపయ్య మచ్చుందర్, భూమేశ్, వరప్రసాద్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,



ప్రజా జ్యోతి మార్చి23

శివ్వంపేట మండలం చెంది గ్రామానికి చెందిన బానూరి చంద్ర గౌడ్ ఇటీవల మరణించడం జరిగింది,గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తన సొంత నిధులు నుండి బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారా గౌడ్,గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి,సతీష్,బలవంత రెడ్డి, భూపాల్ రెడ్డి,కర్ణాకర్,చారి,తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబవుతున్న శివాలయం

# రేపు 5 వ వార్షికోత్సవం



కొల్చారం (ప్రజాజ్యోతి )



రేపు మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మంగళవారం జరుగనున్న శివాలయ 5 వ వార్షికోత్సవ సందర్భంగా రంగంపేట్ ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంఘమేశ్వర్, రాజిరెడ్డి,ప్రభాకర్, భజన మండలి సభ్యులు తెలిపారు. 108 ఒక వంద ఎనిమిది లీటర్ల ఆవు పాలతో శివాలయంలోని శివలింగానికి పాలాతో అభిషేకం, లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి పూజ. 1000 మినప వడలతో ఆంజనేయ స్వామికి నివేదన చేయడం జరుగుతుందన్నారు. పై కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ మహత్కార్య లో భక్తులు. ప్రజలు పాల్గొని అభిషేకం, తమలార్చనలు చేయవచ్చని తెలిపారు. ఆలయ ప్రాంగణమంతా డోజర్ తో చదును చేశారు. ఈ కార్యక్రమంలో దశరత్,చెన్నయ్య , సంతోష్, రఘు, బొజ్జ వీరేశం, రామానుజం,అంజయ్య తదితరులు ఉన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం..


**-పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్**



పరిగి, మార్చి 23 (ప్రజాజ్యోతి): పీసీసీ అధ్యక్షుడు మహేశ్?కుమార్ ?గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారంవికారాబాద్ పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మండల పార్టీ అధ్యక్షులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ తరుపున జిల్లా పరిశీలకులుగా ఫహీం ఖురేషి, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.

## పిడుగు పాటుతో గేదె మృతి

బొంరాస్ పెట్ మార్చి 23 ప్రజా జ్యోతి : బొంరాస్ పెట్ మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామానికి చెందిన కోడి కృష్ణయ్య తండ్రి నరసయ్య కు చెందిన గేదె తన పొలం వద్ద మేత మేస్తున్న



సమయంలో ఆదివారం రోజు సాయంత్రం 4 :20 గంటల ప్రాంతంలో ఆకాశంలో ఏర్పడ్డ పిడుగు పాటుకు గురై మృతి చెందింది. గేదే మృతితో సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు నష్టం వాటిలిందని దీనిపై అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని పేద రైతు వాపోయాడు.

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నీ కలిసిన జిల్లా మాల నాయకులు

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 23 : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోను జూబ్లీహిల్స్ లో అద్దంకి దయాకర్ నివాసంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు కమిటీ



సభ్యులు కలిసి అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,ప్రధానకార్యదర్శి ఎనికే పల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు బి. రాజు,జిల్లా అధికార ప్రతినిధి సైదుపల్లి రాములు,జిల్లా కోశాధికారి బి. రత్నం,జిల్లా సలహాదారులు కే. అనంత రాములు,వసంత్ కుమార్,ప్రేమ్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జి ఎల్.శ్రీనివాస్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసిన

**-మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శాంతి గోపాల్**



బషీరాబాద్ మార్చి 23 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం బొజ్యానాయక్ తండలో ఆదివారం రోజు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యని పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ బషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఎలక్షన్ లో మాటఇచ్చిన అప్రకారంగా కొత్త రేషన్ కార్డులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని కూడా పంపిణీ చేయడం జరిగిందని మండలమహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్ అన్నారు. 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేకపోయిందని పేర్కొన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబోతుంది బడుగు బలహీనవర్గాలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ పథకం యువతకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని,తాండూర్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలను అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతున్నారని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ రామ్, ఏష్యనాయక్ ,బిక్యనాయక్, బాల్య నాయక్, బాప్యనాయక్, సేవ్య నాయక్, పాండునాయక్,మోత్య నాయక్ , మాన్యనాయక్, యువకులు రామచందర్ సునీల్ లక్ష్ మణ్, నూతన రేషన్ కార్డ లబ్ధిదారులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన ప్రజాసంఘాలు**

తాండూర్ మార్చి 23ప్రజా జ్యోతి :- స్వతంత్ర సమరయోధుడు ,విప్లవకారుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని తాండూర్ పట్టణంలోని సీతారాంపేటలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యావర్గ సభ్యులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూర్ పట్టణంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాల లూగిన విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలు , సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు రవి సిఐటియు తాండూర్



మున్సిపల్ కాంట్రాక్టు ఓట్ సోర్సింగ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ బలరాం, రాజు,నర్సింలు, రఘుపతి రాజు సిపిఎం నాయకులు ,సురేష్ గోపాల్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని



**-ముస్లింల కుటుంబాలకు ఇఫ్తార్ విందు**
**-ఆత్మీయ పలకరింపు ఆనందాన్నిస్తుంది**
**-ఎమ్మెల్యే బీఎంఆర్**

తాండూర్ మార్చి 23 ప్రజా జ్యోతి :- ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగలలో రంజాన్ పండుగ ప్రత్యేకతను చాటుకుంటుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ నందు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేకంగా ఏర్పరచిన ప్రార్థన(సామూహిక నమాజ్) లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని




ముస్లింల కు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు వారు జరుపుకునే పండుగలకు కూడ అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్. డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్. ఎమ్మెల్యే కుమారుడు అవినాష్ రెడ్డి, పట్లోళ్ల నర్సింలు, అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల,మైనార్టీ నాయకులు ముస్తఫా పటేల్, అబ్దుల్ హాది, మసూద్, సాజిద్ అలీ, పలువురు ముస్లిం పెద్దలు, మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు చోటివ్వొద్దు



**-ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీలు**

**-అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు**

**-నియోజకవర్గం 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు మార్చి 23 ప్రజా జ్యోతి :-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు అందించేందుకు ప్రతీక కార్యచరణ రూపొందించిందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. ఆదివారం నాడు తాండూరు పట్టణ శివారులోని ఎస్వీఆర్ గార్డెన్లో ఇందిరమ్మ కమిటీ, సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రూ 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు మంజూరు చేయడం జరిగింద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకుప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుంది అన్నారు. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించేందుకు కార్యకర్తలు దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిందన్నారు.అలాగే రైతుభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో బీసీల కు రూ.5లక్షలు, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.6లక్షలు అందిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన పూర్తి చేసి 42 శాతం రిజర్వేషన్ కలిపిస్తు చట్టబద్ధత చేయడం చరిత్రత్మకమైన నిర్ణయం అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు.బీసీల దశాబ్దాల పోరాటంతో బీసీ కులగణన, మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయమన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదగడాన్ని ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ బీసీ కుల గణన సర్వేపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు.రానున్న రెండేళ్లలో తాండూర్ లో రహదారుల సమస్య ఉండదన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చి, నాణ్యమైన పనులు చేసే విధంగా అధికారులను నాయకులను ప్రోత్సహించడం జరిగిందన్నారు.తాండూరు ప్రాంతం బాగుపడాలంటే ఇక్కడ విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాండూర్ నియోజ కవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, అజయ్ ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మురళీ గౌడ్, భీప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్.**

**కొడంగల్ మార్చి 23 ప్రజా జ్యోతి న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటి సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల నిజామాబాదులో బి ఎల్ ఎన్ , గార్డెన్ మాధవ నగర్ ఏపూరి బ్రహ్మం హాల్ లో 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగే రైతు సంఘం రాష్ట్ర మహాసభలకు వికారాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా రైతులను కోరుతూ రాష్ట్ర మహాసభలకు దేశంలోని వివిధ రంగాలకు చెందిన మేధావులు కళాకారులు కమ్యూనిస్టు అతిరథ మహారథులు విచ్చేయుచున్నారని దేశంలోని రైతులందరూ సుభిక్షంగా ఉండేందుకు కార్యాచరణ రూపొందించబడుతోందని రైతులకు తగిన సూచనలు సలహాలు అందజేస్తారని రైతులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**- పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్**



**దోమ మార్చి 23 (ప్రజా జ్యోతి) :**

రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా పరిగి నియోజకవర్గ ముస్లిం సోదరులకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదివారం సాయంత్రం శారద గార్డెన్ పరిగిలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేసి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు డా.రితిక్ రెడ్డి కూడా పాల్గొన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా బి సి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,షబ్బీర్,ఖద్దీర్, సండి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.